Regd. No. N.44

To Let

గోలకొండపత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౫ ● హైదరాబాదు ... స్వభాను మాఘ బ. ౧౫ [...] గురువారము ● సంచిక ౫౦

అడుగుపడదల్లరం వెనకకు తగ్గింది

[illegible]

బుధవారము ... ఈ పత్రికను ... ముందుగానే ప్రకటించినాము.

బెంగాల్ క్షామము వల్ల ౩౫,౦౦,౦౦౦ మంది మరణించినారు

[illegible]

కాంగ్రెసునుండుటను కొల్పుట

[illegible]

గద్వాల

[illegible]

పోలీసులారికి ఒకమనవి

[illegible]

నందుసేవ చేయుట గూడ నేరమా!

సరళాదేవిగారి వివరణ

[illegible]

కొరియాకు స్వాతంత్ర్యము

[illegible]

లండన్‌కు తగులబెట్టుటకు జర్మనుల విఫల ప్రయత్నము

[illegible]

పార్లమెంటు భవనము కొట్లలో భద్రముచేస్తే!

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర మాఘ బ॥ ౧౯ గురువారము

డాక్టరుగారి మాతృభాషాసేవ

చక్రవర్తుల రాజగోపాలాచారి గారు ఒక కాలములో గొప్ప వకీలుగా ఉండిరి. వారు సహాయనిరాకరణోద్యమకాలమునుండి దేశసేవ చేసినారు. రాజకీయములో ఒకే విధానము నవలంబించి మారకుండా ఉండడము మూర్ఖులపని అను సుప్రసిద్ధ న్యాయమ్మును వారవలంబించినారు. ఈ మూడేండ్లనుండి వారిలో చాలా మార్పులు కనబడినవి. దానికి ప్రజలు ఓర్చుకోలేకపోయినారు. దానికి గుర్తు వారిని మసిబుడ్లతో బొంబాయిలో కొట్టియుండినది జ్ఞాపకానికి వస్తున్నది. లార్డు వేవెల్‌గార్లు పాకిస్థాన్ అనర్థదాయకమని అంటే అదేకాలములోనే ఆచారిగారు పాకిస్థాన్ ఏర్పడితే నాకభ్యంతరంలేదని అన్నారు. శ్రీ మ్యాక్ గారు మాఘువారాల క్రిందట హైదరాబాదుకు వచ్చిరి. ఉస్మానియా స్నాతకోపన్యాస మిచ్చిరి. అదే సందర్భములో వారు డాక్టర్ బిరుదమును పొంది పోయిరి. వారి పాండిత్య ప్రతిభా ప్రజ్ఞావిశేషములకు వారికి డాక్టర్ బిరుదమిస్తే ఏమి న్నితప్పలేదు. మద్రాసీవారు సునిశిత బుద్ధికుశలతకు అఖిలభారత విఖ్యాతి గాంచినారు. వారిలో అతి చతురత (Over intelligence) బృహద్విమర్శనశక్తి (Supercriticism) అను గుణాలు విస్పష్టమైనవి.

మన డాక్టరుగారు హైదరాబాదులో ఇచ్చిన స్నాతకోపన్యాసము సకల జనరంజని అను బిరుదము పొందదగినది. ఈ కాలపు రాజకీయములలో నేరుగా సూటిగా చెప్పుట రాజకీయజ్ఞతకులోటు. డొంకతిరుగుడు ద్రావిడ ప్రాణాయామ రూపముగా చెప్పితే అదే ప్రజ్ఞాధురంధరత అనిపించుకొనును. విద్యా విధానములో మాతృభాషకు స్థానమెద్ది అని యింగ్లాండులో కాని అమెరికాలో కాని బహుభాషలు కల- అనగా ౧౦౦ భాషలవరకు కల- రష్యాలో కాని, మూడు ప్రధానభాషలు కల ఆ చిట్టి స్విస్సుదేశములో కాని తుదకు కలియుగ రాక్షసులని పకటితులైన జర్మన్, జపానువారి దేశాలలో కాని విచారించండి. వారు ఒకే మాట చెప్పుదురు. బాలురమాతృభాషయందే విద్యచెప్పవలెను అని వారనితీరుదురు. కాని మన డాక్టరుగారేమన్నారు. అవును మాతృభాష ఆదర్శప్రాయంగానే ఉంటుంది. కాని ఈ రాష్ట్రములో బహుభాషల చిక్కున్నదికదా. హైస్కూళ్ళలో తప్పకుండా మాతృభాష ఉంటే మెచ్చుకోదగినదే కాని ఇక్కడ కళాశాలలలో ఉర్దూ అయినప్పుడు హైస్కూళ్ళలోని మాతృభాషతో యేమిలాభము. మాతృభాషకి విద్య బాగానే ఉంటుందికాని వాటి ఏర్పాటుకై ఎంతటి ఆర్థికావసరముంటుందో గమనించండి అనే ధోరణిలో ఇటుకొంత అటుకొంత ఏమేమో చెప్పి తప్పకొన్నారు.

డాక్టరుగారి తర్క- వితర్కాలు మాతృభాషకు విరుద్ధముగా ఒక క్షణముకూడా నిలువవు. మాతృభాషావిద్యకు వ్యతిరేకముగా పది వేలు కారణాలు చెప్పండి; మొంతకాలము వరకు ౧౦౦ భాషలుకల రష్యాలో ఏచిక్కు కూడా లేకుండా ఆందోళనము లేకుండా ౧౦౦ భాషలలోకూడా జనులకు విద్య చెప్పించుచున్నారో ఎంత వరకు ౧౨,౦౦౦ చదరపుమైళ్ళ వైశాల్యముగల అనగా హైదరాబాదు రాష్ట్ర వైశాల్యములో అయిదవ భాగము మాత్రమేయుండి మూడు ప్రధానభాషలకు సరిసమానస్థానమిచ్చిన స్విస్సుదేశములో మాతృభాషల మూడింటిలోను విభేదమావంతయు చేయరో అంతవరకు హైదరాబాదు రాష్ట్రములో ప్రధానభాషలగు తెలుగు, మరాటీ, కన్నడీభాషలకు విద్యావిధానములోనే కాక కచ్చేరీలలోను తగినస్థానములేదని వాదించువారి వాదన సరికాదనియు ఒప్పుకోదగినది కానియు పై మూడు భాషలవారు భావించుచుండ గలరని వారి వివిధసభలలోని వివిధతీర్మానము చాటుచున్నవి.

హైదరాబాదులో నానార్థాల కవిత్వమువలె మాతృభాషను గూర్చి అభిప్రాయమిచ్చిన మన డాక్టరుగారు వారాలలోనే మరొక దేశసంస్థానమగు కొల్హాపూరుఅను సంస్థానములోని రాజారాం కళాశాలలో నుపన్యసించుచు "అన్ని తరగతులలోను కళాశాలలలోను మాతృభాషలలోనే విద్య చెప్పవలెను" అని నూత్రించినట్లు యునైటెడ్ ప్రెస్సువార్త [ఎ.పి. వార్తలో అది ఉన్నదో లేదో మేము స్పష్టముగా చెప్పజాలము.] హైదరాబాదులోని ఉస్మానియా కళాశాలలో మాతృభాష పనికిరాకపోయెనా? కొల్హాపూర్ కాలేజీలో అది పనికివచ్చెనా! ఇంతలో ఇంత భేదము చేసిన మన డాక్టరుగారి రాజనీతి నేమనవలెను? డాక్టరుగారికి కొల్హాపూరులో కూడా ఒక డాక్టరు బిరుదమును ప్రసాదించక పోయిరని విచారముకలుగుచున్నది.

హైదరాబాదనగరములో రిక్షాలకు ఇక ముందు సంవత్సరానికి మూడురూపాయిల పన్ను, ఆరూపాయిల రిజిష్టరీ ఫీసు రెండు పన్నులు వేయుదురు. చాలా రిక్షాలకు యజమానులున్నారు వారు రిక్షాల కిరాయకిత్తురు వారివలన రిక్షాలు లాగేవారికి ష్టాలున్నవి. కనక రిక్షాల కిరాయి యజమానులకు ప్రభుత్వమేయిచ్చి రిక్షాలవారివద్దకీసులపై బాకీవసూలు చేసుకొని రిక్షా నడుపువారికే యిచ్చివేసే ఆలోచనను ప్రభుత్వమువారు చేయుచున్నారు.

* *

సికిందరాబాదు ... తేదీ ౨౦.౨.౪౪ నాడు జగన్నాథరావుగారు ... సందర్భములో రాజాగారు ... శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమునకు ౧౧౧ రూ॥ విరాళమునొసగిరి. వారికి మాతృభాషాభిమానమునకు తెల్పుకొనుచున్నాము ... గారు ...చున్నారు.

* *

శ్రీనిజాం కళాశాల తెనుగు సాహిత్యసమితి వారి కోత్సవము ఈ నెల ౨౯ తేదీ మంగళవారం సాయంత్రం కళాశాల ప్రిన్సిపాలుగారి ... అధ్యక్షతన జరుగును. ... గారు సన్మానిస్తారు. ఆహ్వానితులు.

* *

ఢిల్లీలో ఆంధ్రులు ... కాంగ్రెసు సభ జరుగుచున్నది ... పండితుడని ... మాసములో ... చాలా ... గుప్త తో ... దర్శకత్వ ...

... ... [...

ప్రతికాసంఘమువారి నిర్ణయము

హైదరాబాదు పత్రికలలో రెండుమూడు తప్ప తక్కినపత్రికలన్నియునుకమకుల్లాముగు స్వాతంత్ర్యము లభించువరకు ప్రభుత్వోధాన్య కంట్రోలు సంబంధమగు వార్తలను ప్రకటించరాదని నిర్ణయించుకొనినారు. ఆదేవిషయమునుగూర్చి వారు మొన్నటి శుక్రవారము నాడు మంత్రిగారికి సంపాదకుల యింటిలో సమావేశమై మరికొన్ని ముఖ్యమగు నిర్ణయములను కావించుకొనియున్నారు. (ర. న్యూ)

కస్తూరిబాయి స్థితి ప్రమాదకరము

౨౦ ఫిబ్రవరి

మహాత్మా గాంధిగారి సతీమణిగారగు కస్తూరిబాయిగారు జెయిలులో గాంధీగారివద్దనే గుండెజబ్బుతో బాధపడుచున్నారు. ఈమధ్య వారిస్థితి మరింత చెడినదనియు, వారు ప్రమాదకర స్థితిలో నున్నారనియు బొంబాయి ప్రభుత్వము వారు ప్రకటించియున్నారు.

పురుషోత్తమునిలో దివ్యతత్త్వము

లోకవిఖ్యాత కవిశేఖరుడగు రవీంద్రనాథ టాగూరుగారు విశ్వవిఖ్యాత మహాత్ముడగు గాంధీగారినిగూర్చి ఒకమారిట్లు సెలవిచ్చియుండిరి,—

"గాంధీగారిలోని నిజమగురహస్యమునకు వారిలోని యోగశక్తి నిరంతరతపస్సు ఆత్మార్పణము అను దివ్యగణాలలో కలదు- చాలమంది పెద్దమనుష్యులు త్యాగంచేస్తారు. కాని అది స్వార్థానికై గాంధీ అట్లుకాక. ఆత్మయజ్ఞము అతనుచేయు త్యాగమే అతడుగా మూర్తీభవించినది.

అతనికి అధికారము కొట్టును ఉద్యోగ మువసరంలేదు. ధనంకష్ట పేరుప్రతిష్ఠలు కోరడు. భారతఖండ సింహాసన మర్పించిచూడుడు. దానిని నిరాకరించివేయును. ఇంకా ఏమైనాఅంటే ఆసింహాసనములోని బంగారమును వజ్రాలను అన్నింటిని పేదవేసి వచ్చినధనమును బీదలకు వెదజల్లును. నిష్కామకర్మ సెల్లప్పుడున్నూ చేయును తుదకు కృతజ్ఞతనుకూడ వినవొల్లడు.

చక్రవర్తుల, మహారాజులు, తోపులు, బంధనాలు, ఘోరకష్టాలు, అవమానాలు, హింసలు తుదకు ఉరికంబము. ఇవేవియునూ గాంధీఆత్మను వంచజాలవు.

అతడు ఏకాత్ముడు. నర్ము కష్టపెట్టితే త్రాహి త్రాహి అని కూయిదురుకు అతన్ని కష్టపెడితే అతడు చిరునవ్వులో పాలిగా లిచ్చివేయును.

ఆ దివ్యాత్మ ముందు నేను ఎందుకన్నూ పనికిరానివాన్ని. అవసరం వచ్చిననాడు గాంధీని ప్రపంచమంతా కోరుచు ప్రేమ స్వాతంత్ర్యము, భాతృత్వము అను అతని సందేశాలను ప్రపంచము కోరవలసివచ్చును.

ప్రాక్ప్రపంచమునకు అర్హుడైన మహాపురుషుడు లభించినాడు ఆధ్యాత్మిక వాతావరణములో అతడు ఉత్తమోత్తముడని రుజువు చేసుకొనియున్నాడు

చందాదారులకు సూచన

మాకార్యాలయమునకు ఫిర్యాదు ఉత్తరములు వ్రాసేవారు తమ చందా నంబరు లేక రూపాయిలు చెల్లించిన తేది తెలుపవలెను. అట్టివాటికే జవాబు వ్రాయనగును. మా జవాబు కోరువారు జవాబుకార్డుగాని స్టాంపులుగాని పంపినచో జవాబు వ్రాయబడును. తమ చిరునామాలు సరిగాను విడి విడిగాను వ్రాయండి. ఇట్లు

మేనేజరు గోలకొండపత్రిక

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిష్ ఇండియాలో సంవత్సరం చందా రూ. కల్దారు
విడి ప్రతి ౦-౧-౨
పాత ప్రతి వెల ప్రత్యేకము

Vol. 18 — No 80

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad· Dn·

The only Popular Paper that reaches the masses in the Dominionns

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

24 — 2 — 1944

వకీళ్లంతా దద్దరిల్లినకథ

అమృతసర్ నారాయణగారిని పంజాబులో నిర్బంధించినారని ఆతనిపక్షాన వాదించుటకై బొంబాయి బారిస్టరైన పార్ధివాలాగారు లాహోరుకు వచ్చిరి. కోర్టువరాండాయందు అతన్ని పోలీసువారుపట్టి బంధించి మూతిపెట్టి మరికొన్నాళ్ళకు అనుకూలాన్ని చూచుకొని వదలిపెట్టినారు. పార్ధివాలా పోలీసువారి ఆతిథ్యానికి గురియైన కాలములో తనపక్షాన ఒక వ్యక్తిస్వాతంత్ర్య (హెబియస్ కార్పస్) వ్యాజ్యము హైకోర్టుకు వ్రాసెను. మరియు లాహోరువారియొక్కయు బొంబాయి యొక్కయు సర్కారీవకీళ్ళకున్ను జాబులువ్రాసెను. వాటిని వారికి పంపుటకుమారుగా పోలీసుఅధికారి వాటిని తనపై అధికారియొక్క ఫర్మానును అనుసరించి చింపి పారవేసెను. ఆవిషయాలను లాహోరు హైకోర్టులో శ్రీ యం. ఎన్. నారాయణగారు చర్చకు తెచ్చిరి. చింపుటకై ఫర్మానిచ్చిన పోలీసు అధికారి కైనను చింపివేసిన మిర్జా అసద్ బేగ్ అను అధికారియైనను న్యాయస్థానధిక్కారపు అపరాధమును మోపి విచారణకు తెచ్చిరి. పోలీసుపక్షాన సేఠీ అనే వకీలు వాదించినాడు. ఆ విచారణలో న్యాయాధికారులు, వకీళ్ళు మున్నగువారి విధముగా చర్చచేసిరి.

ప్ర. న్యాయమూర్తి — పోలీసువారు సర్కారీ వకీళ్ళకు జాబులంపలేదుగదా.

అబ్దుల్ రషీద్ న్యాయమూర్తి — అవి పోలీసు వారి సొత్తులు కావేకావు.

ప్ర. న్యా— వారు జాబులను నిర్బంధించి యుండ వచ్చునుకాని ఆ టిక్కెట్లు నాశనం చేసిరో అర్థంకాదు.

ఆ. ర. న్యా— జీవన్‌లాల్ కాపూరును పార్ధివాలా చూచే దానికి అంగీకరించలేదెందుకు.

మున్షీ— నేనుకూడా అంతేచేసియుందును.

అ. రషీ. న్యా— అతడు సిక్కుడై పారిపోయెనని అంటారా!

మున్షీ— మహాప్రభో — అప్పటి వాతావరణంలో యెట్టివాడైనా సరేకాని ఆనపడే పార్ధివాలా అరెస్టుతో ఇక్కడి వకీళ్ళంతా ఉక్కిరిబిక్కిరియై వైప్రకాశ్ నారాయణగారి కేసులో నిలబడుట కొక్కరున్నా ధైర్యం వహించినవారు కారు. నేను బొంబాయినుండి లాహోరుకు వచ్చేవరకు కాపూరుగారు కూడా సిద్ధపడలేకపోయిరా.

అ. రసి. న్యా— ఆఁ అవును. పార్ధివాలానుపట్టుకొన్న మరుసటి దినం కాపూరు నావద్దకు వచ్చి తప్పును ఒప్పుకొని నాకున్నూ కనిపించినాడు.

మున్షీ— మహాప్రభో! ఈ కోర్టులో కనుక తెల్పుమన్నారు వినండి. కాపూరు కూడా ఇదేమో ప్రమాదమని భయపడిపోయినాడు. పార్ధివాలాను పట్టిన తర్వాత జయప్రకాశపక్షాన వాదించుటకు సాహసించలేదు.

కాపూరులా మహాప్రభో! ఉన్నంతా తెలుపుకొంటాను చిత్తగించండి. మార్షల్‌లా (దేశాన్ని కోర్టకస్పుచెప్పినప్పుడు న్యాయశాసనాలను ఆపి వేసి నిరంకుశపాలనమును చేసినప్పుడు మార్షల్‌లా అంటారు) అట్టిపోలీసు రాజ్యంలో ఎంతటి భయంకరమైన వాతావరణంలో ఈ నగరంలో ఆవరించియుండినదని నేను మనసులోనిమాట బయటపెడుతున్నాను. నేనుకాని మరేవకీలుకాని భయపడి జయప్రకాశనారాయణ కేసు పట్టుకొనుటను నిరాకరించినాము.

మున్షీ— పోలీసువారు పార్ధివాలాను అరెస్టుచేయుటలో న్యాయవిచారణను భంగపరచలేదని చెప్పినవారెవరు.

ఆ. ర. న్యాయమూర్తి— అయితే ఆపట్నంలో అందరు వకీళ్ళు కాంగ్రెసువారను కోవారినంతా పోలీసువారు అరెస్టుచేస్తారనేనా.

మున్షీ— వకీళ్ళను భయపెట్టేవారుకలరంటే అది తప్పే. పార్ధివాలాగారు వకీలుపని చేయుటకే లాహోరుకు వచ్చియుండిరి.

ఆ. న్యా— పార్ధివాలా యిదివరకు తెలియకపోయి యుండెనని పోలీసువారికి తెలిసియుండును.

మున్షీ— అట్లైతే నేనున్న అవసరానికి అనుకూలించేటే నేను రెండుమాటలు తెలియజేసి చెప్పినాను ప్రభో!

ఆ. ర. న్యా— అట్లైతే వారు సమ్మతించకూడా అనుమానించుతుంటారు

మున్షీ— వారింతవరకు నన్ను అనుగ్రహించినందులకు వారికి కృతజ్ఞుడను!

ప్ర. న్యా— పోలీసువారి వాద మెట్లయినాసరే పార్ధివాలా అరెస్టు సమయసందర్భాలు చాలా విచారకరమగు విషయాలు

మున్షీ— భీభత్సరస ప్రకటన చేయుటంతా జేసినారు

ప్ర. న్యా— సర్కారీవకీళ్ళకువ్రాసిన జాబులేమైనవి

సేఠీ— అవి చింపివేయబడినవి.

ర. న్యా— బలేభేష్, బలేభేష్, ఎవరయ్యాఇంతపని చేసెది?

సేఠీ— సబ్ ఇన్‌స్పెక్టరును రాబిన్‌సన్ ఆజ్ఞాపించినందున అతడు చింపివేసెను.

ప్ర. న్యా— అట్లైతే ఒక ప్రధానమూర్తికికాని, అతనిసోదర న్యాయాధీశులకుగాని వ్రాసిన జాబులు సరిగాచేరవలెననేటే ఒక పోలీసు అధికారియొక్క అనుగ్రహంపై అంతా ఆధారపడియుంటుందన్నమాట.

ఆ. ర. న్యా— ఉత్తరాలు చింపినది నేను నమ్మను కాని అట్లుచేస్తే అది పోలీసువారి కపకీర్తికరము.

ప్ర. న్యా— నాజాబులను ఒకఅధికారి చింపడం— ఓహో! ఇది చాలా గొప్పతప్పుసుమా!

ఆ. ర. న్యా— అయితే ఇదంతా ఏ న్యాయశాస్త్ర సూత్రానుసారిచి చింపివేసినారో దయచేసి తెలుపుమా.

సేఠీ— రాబిన్‌సన్ ఆజాబులు పనికిరావులే అని చింపివేయించినాడు.

ప్ర. న్యా— ఎవరైనా కోర్టులో వినతిపెట్టితే దాన్ని మేము చింపివేయజాలము. కాని పోలీసు వారు చింపివేసేటందుకుతగినది. మేము చేయజాలని పనిని వారు జేయగలుగుతున్నారు. న్యాయస్థానాధికారాలను వారే లాగుకొని తమచేతుల్లో పెట్టుకొన్నారు.

మున్షీ— కోర్టుఅధికారులకంటే హెచ్చుఅధికారాలే వారు తమకుతామె యిచ్చుకొన్నారు ప్రభో!

దానం

వరంగల్ రంగంపేటలోని వైదికకళాశాలకు శ్రీమాన్ ధార్మికశిరోమణి రాజా పన్నాలాల్ గారు ప్రతివత్సర వార్షికవిరాళముగా నీవత్సరము 300 రూప్యములు నొసంగిరి. ఇట్టి విద్యార్థిమాపులకు నామనఃపూర్వక ధన్యవాదములు తెలియజేయుచున్నాము.

వోలేటి లక్ష్మీనరసింహాచార్యులు

ఇంగ్లీషు ప్రజలలో కొంతమార్పు

హిందూస్థానమంటే పార్లమెంటులోనే రెంచి అన్ని ఖాళీఅయిపోతూఉండడం సాధారణదృశ్యం ఇంగ్లీషుప్రజలకు పార్లమెంటుమాట టోరీలమాటయే బైబిల్ వాక్యం! అట్టిచో యీమధ్య ఇంగ్లాండులో రాజకీయపాఠము కొంత యెదురుతిరిగినట్లు కనబడుతుంది. కొన్నాళ్ళక్రిందట ఒకమధ్య ఎన్నికలో ఒకసభ్యుడు నేను హిందూస్థాన స్వాతంత్ర్యానికి పాటుబడుతాను అనే నినాదముతో నిలబడగా ప్రజలు ఆతన్నే యెన్నుకొనిరి. చర్చిల్ పార్టీవారు నాటక కొరుకున్నారు. ఇప్పుడు మరొకవార్త వచ్చినది. లార్డ్ హార్టింగ్టన్ అనే పెద్దపేరుగల దొరజాతివాడు డర్బీషైర్‌లోని ఒక కాళ్ళీకళ్ళీ ఖాళీస్థానానికి అభ్యర్థిగా నిలబడినాడు. అతడు చర్చిల్‌గారి పార్టీవాడు. మరొకడు చార్లస్ వైట్ అనేవాడు సోషలిస్టు అతని ఎన్నికల ప్రమాణమేమనగా నేను హిందూస్థాన స్వాతంత్ర్యము కోరుతాను. మహాత్మాగాంధిగారి విడుదలనుకోరుతాను. అని ప్రజలకు ఆతనికే ఓటు కళ్ళుకనోట్లు (ఛందకాలు) ఇచ్చినారు. లార్డుగారి కంటే సోషలిస్టుకు రెట్టింపు ఛందకాలెక్కువగా లభించినవి. పత్రికలవారు వైటుతో గెలిచినతర్వాత మాట్లాడగా బ్రిటిషుప్రజలకు హిందూస్థానముతో గట్టిగా సానుభూతికలదని చెప్పినాడు.

భారతదేశ విషయము బ్రిటిష్ ప్రజలకు విశదీకరించాలె.

నలుగురు ప్రముఖులకు పాస్‌పోర్టు కావాలని సర్ విజయా గారివాదన

భారతదేశము సందర్భాన్ని విషయాలను బ్రిటిష్‌ప్రజా నీకానికినివ్వక్త పరచాలంటేసర్ యస్ రాధాకృష్ణన్, శ్రీమతిసరోజినీ నాయుడు, డా॥జయకర్, డా॥ఖాన్ సాహెబ్ వంటి ప్రముఖులకు స్వయముగా వెళ్లిచెప్పుకొనుటకై పాస్‌పోర్టు మొదలగుసౌకర్యాలు యివ్వవలెనని సర్. విజయాగారు అభిప్రాయపడు చున్నారు పై నల్గురు నలుగురితోబాటు జిన్నాగారుకూడ వెళ్ళి తమపాకిస్థాన విషయమై చెప్పుకునే టట్లయితే ఎంతో బాగుంటుంది. కానిజిన్నాగారి మాత్రము బహిరంగముగా, ఏగుంద్రబల్లవద్దకూడా పాకిస్థానము విషయము చర్చించడానికి ఒప్పుకునే ట్టుగా లేదు.

విద్యార్థులన్నా వైస్రాయిగారు రాజకీయఖైదీలను వదలజాలమనే ఈసమయములో పైకుదహరించబడిన పెద్దమనుష్యులకైనా యింగ్లండుకుపోయి తమ దేశవిషయాలను తెలుపుకునేటందుకు అనుమతించి, వారికి కావలసిన ఆనుకూలములు ఏర్పాటుచేస్తే బాగుంటుందని విజయాగారు సూచించినారు.

సి. రాజగోపాలాచారిగారు మద్రాసుకు వైస్రాయిగారువచ్చిన సందర్భములోవారితో గంటసేపు వరకు కలిసిమాట్లాడినట్లు తర్వాత అతడు మద్రాసు గవర్నరులో ఒకటింబాతు గంటసేపు కలిసిమాట్లాడినారు. వైస్రాయిగారితో మాట్లాడిన తర్వాతఆయనభావ మెట్టిదని పత్రికల వారుయుక్తిగా అడిగినచో నేమిన్ని చెప్పదలచుకోలేదు అనిఆతడుస్మృతి ప్రాయంగా చెప్పుకొన్నారు వైస్రాయిగారు భోగ్ గారికి, కొచ్చిన్ దివాన్ గారికి, డాక్టర్ సుబ్బరాయన్ గారికిన్నీ దర్శనమిచ్చి వారితో సంభాషించినారు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.